


బుధవారం 28 జనవరి 2026 పేజీలు : 10

# మేడారం జాతరకు సర్వం సిద్ధం




- నాలుగు రోజుల పాటు జరగనున్న మేడారం సమ్మక్క-సారక్క మహాజాతర ప్రారంభం
- ఈ వేడుకకు రెండు కోట్ల మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా
- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ. 251 కోట్లతో భారీ ఏర్పాట్లు
- భక్తుల కోసం ప్రత్యేక బస్సులు, రైళ్లు... అందుబాటులో హెలికాప్టర్ సేవలు!
- భద్రత కోసం 13,000 మంది పోలీసుల మోహరింపు, డ్రోన్లతో నిఘా

2

# మున్సి 'పోల్స్' లో బిఆర్ఎస్ పాచికలు పారేనా

- అభివృద్ధికి జై కొట్టనున్న అందోల్ ప్రజలు
- మంత్రి చేపట్టిన అభివృద్ధి పనులే గెలుపు తారక మంత్రం

అధికార కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చే విషయంలో బిఆర్ఎస్ రచిస్తున్న వ్యూహాల పాచికలు పారేనా? అన్న ప్రశ్నకి సమాధానం ఆశాజనికంగా లేనట్లే అన్న చర్చ అందోలులో జోరుగా సాగుతోంది. దీనికి ప్రధాన కారణం బిఆర్ఎస్ హయాంలో అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి ఇసుమంతైనా జరగలేదనే అపవాదు ఆ పార్టీ మూట గట్టుకోవడమే. విద్యా, ఉపాధి, అభివృద్ధి విషయంలో ఆ పార్టీ అందోల్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందనే చెప్పాలి. గత ప్రభుత్వం అందోలు ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరం ఉంచితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతూ అందోలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. అధికార పార్టీ నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు.




2

అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో విద్యాలయాల భవన సముదాయాల నిర్మాణం, హాస్పిటల్ భవన సముదాయాలు, పరిపాలన భవన సముదాయాలు, మహిళా సమాఖ్య సంఘాల సమావేశాల నిర్వహణకు భవనాల నిర్మాణం, సంగుపేట నుండి అందోల్-జోగిపేట మీదుగా అన్నాసాగర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ, జోగిపేట వ్యాపార అభివృద్ధికై పరిసర

# చండీ యాగంకు అన్ని ఏర్పాట్లు

-గుప్త నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు ఆశ్రమం లో వైభవంగా పూజలు

-ఏదైనా సాధన తోనే సాధ్యం

- శ్రీ దత్తగిరి మహారాజు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్

**సంగారెడ్డి , జనవరి 27, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

శ్రీ దత్తగిరి మాహరాజ్ ఆశ్రమం సంగారెడ్డి శాఖలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ రాజశ్యామల నరోత్రోత్సవాలు మంగళవారానికి తొమ్మిది రోజులు చేరుకున్నాయి. పూజల్లో భాగంగా శ్రీ మహాకాళి మాతాకు ఘనంగా పూజలు నిర్వహించారు. మరకతలింగ అభిషేకం, రుద్ర హోమం, కుంకుమార్చన, లలిత సహస్ర పారాయణం, మహా మంగళ హారతి, అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు సిద్దేశ్వరానందగిరి మహరాజ్ మాట్లాడుతూ నవరాత్రుల తర్వాత బుధవారం రోజు చండీయాగానికి అన్ని ఏర్పాట్లు ఉత్సవ కమిటీ



సభ్యులు చేసినారని తెలిపారు. శ్రీ రాజేష్ శ్యామల నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు జరిగినాయని, సంగారెడ్డి జిల్లా వాసులు ఎంతో పుణ్యం చేసుకున్నారన్నారు, కాబట్టి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గుప్త నవరాత్రి ఉత్సవాలలో గతంలో రాజులు నిర్వహించే వారిని తెలిపారు. ఎవరికైనా అసాధ్యం అనేది ఉండదని, ఏదైనా సాధన తోనే సాధ్యం అవుతుందన్నారు. ఇక్కడ నిర్వహించే రాజ్యశ్యామల నవరాత్రి



ఉత్సవాలు లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బుధవారం నిర్వహించబోయే చండీ యాగానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహతో పలువురు ప్రముఖులుతో పాటు జిల్లా అధికారులు రానున్నారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్త సురేష్, రేఖా గుప్తా, ఉత్సవ కమిటీ సభ్యులు వీరేశం, బస్వరాజ్, అశోక్ బాబు, రాజేశ్వర్‌తో పాటు పెద్ద ఎత్తున భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మున్సి'పోల్స్' లో బిఆర్ఎస్ పాచికలు పారేనా

మొదటి పేజీ తరువాయి

అధికార కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చే విషయంలో బిఆర్ఎస్ రచిస్తున్న వ్యూహాల పాచికలు పారేనా? అన్న ప్రశ్నకి సమాధానం ఆశాజనికంగా లేనట్లే అన్న చర్చ అందోలులో జోరుగా సాగుతోంది. దీనికి ప్రధాన కారణం బిఆర్ఎస్ హయాంలో అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి ఇసుమంతైనా జరగలేదనే అపవాదు ఆ పార్టీ మూట గట్టుకోవడమే. విద్యా, ఉపాధి, అభివృద్ధి విషయంలో ఆ పార్టీ అందోల్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందనే చెప్పాలి. గత ప్రభుత్వం అందోలు ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరం ఉంచితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతూ అందోలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. అధికార పార్టీ నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో విద్యాలయాల భవన సముదాయాల నిర్మాణం, హాస్పిటల్ భవన సముదాయాలు, పరిపాలన భవన సముదాయాలు, మహిళా సమాఖ్య సంఘాల సమావేశాల నిర్వహణకు భవనాల నిర్మాణం, సంగుపేట నుండి అందోల్-జోగిపేట మీదుగా అన్నాసాగర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ, జోగిపేట వ్యాపార అభివృద్ధికై పరిసర ప్రాంతాలను అనుసంధానిస్తూ అజ్జమరి బ్రిడ్జ్ నిర్మాణం, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించేందుకై కంపెనీల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులతో అందోల్ ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు.

**అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టిపోటీ లేనట్టే!**

అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టిపోటీ లేనట్టేనని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో అందోలులో అభివృద్ధి పనుల కొరకు నిధుల వరద కొనసాగుతుంది. సమస్య ఇదీ అని మంత్రి దృష్టికి చేరితే చాలు ఆ పని కోసం నిధులు మంజూరు అయినట్లే. పని ఏదైనా? అవసరం ఎక్కడైనా? భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మంత్రి దామోదర రాజనర్సింహ అందోలు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న పనులు అభివృద్ధి తారక మంత్రంలా అధికార కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే అంశం. కాగా బిఆర్ఎస్ హయాంలో జోగిపేట పట్టణం అభివృద్ధికి నోచుకోకపోవడం. ఆ పార్టీకి గొడ్డలి పెట్టులా మారనుందనడంలో సందేహమే లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధియే తమ అజెండాగా మంత్రి దామోదర్ చేపడుతున్న పనులే అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు పెంచిందనే చెప్పాలి. దీంతో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించినంది.

**ప్రజల విశ్వసనీతకు బిజెపి దూరం**

పట్టణ ప్రజల్లో బిజెపికి మంచిపట్టున్నా.. అందోలులో స్థానికంగా ఉన్న నాయకత్వ లోపంతో ప్రజల విశ్వసనీయతకు బిజెపి దూరంగా ఉంటుందనడంలో సందేహం లేదు. ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సొంతంగా తమ అభ్యర్థులను బరిలో నిలపకపోవడం, పైపెచ్చు బి ఆర్ ఎస్ పార్టీకి బిజెపి నాయకులు తొత్తుగా వ్యవహరించడంతో ప్రజల్లో స్థానిక బిజెపి నాయకుల పట్ల విశ్వాసం సన్నగిల్లుతోంది. గ్రూపు రాజకీయాలతో సతమతమవుతూ స్థానికంగా నాయకత్వలేమితో కొట్టుమిట్టాడుతున్న బిజెపి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేరకు రాణించెనుందో చూడాలి మరి.

**మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీదే..**

అందోలు - జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ పీఠం అధికార కాంగ్రెస్ పార్టీ దక్కించుకోనుంది. 20 వార్డులు ఉన్న అందోలు- జోగిపేట మున్సిపాలిటీలో 13నుండి 15 స్థానాలు గెలుచుకుని చైర్మన్ పీఠం కైవసం చేసుకోనుంది. బిఆర్ఎస్ పార్టీ 4 నుండి 5 స్థానాలకు పరిమితం అవనుండగా 1నుండి 2 స్థానాల్లో బిజెపి గెలిచే అవకాశం




ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి దామోదర చొరవతో అందోలు లో జరిగిన అభివృద్ధిని పరిగణలోకి తీసుకుంటే అందోల్-జోగిపేటలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో దాదాపు 20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి. కానీ రిజర్వేషన్ల అంశం తమకు అనుకూలంగా రాలేదంటూ కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అసంతృప్తిలో ఉన్నారు. కౌన్సిలర్ గా పోటీ చేసే వార్డుల మార్పుతో స్థానికంగా ఉన్న సొంత పార్టీ నాయకుల మధ్య పోటీ పెరిగింది. ఈ కారణం చేతనే నాలుగు నుండి ఐదు స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే అవకాశాలు మెరుగుపడ్డాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపు, పార్టీ పట్ల అంకితభావం, మంత్రి నిర్ణయానికి కట్టుబడి పని చేసే నాయకుల తీరు, అంతర్గతంగా నాయకుల మధ్య సమన్వయం ఏ మేరకు పార్టీ గెలిచే స్థానాలను పెంచుతాయో వేచి చూడాలి.

# మేడారం జాతరకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర రేపు (జనవరి 28) ప్రారంభం కానుంది. ములుగు జిల్లాలోని మేడారం గ్రామంలో జరిగే ఈ నాలుగు రోజుల వేడుకకు దేశం నలుమూలల నుంచి సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌కు దాదాపు 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గిరిజన పుణ్యక్షేత్రం ఇప్పటికే జనసంద్రంగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల నుంచి గిరిజనులు, గిరిజనేతరులు ఈ జాతరకు పోటెత్తుతున్నారు. ఇప్పటికే గత కొద్ది రోజులుగా దాదాపు 10 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. వనదేవతలైన సమ్మక్క, సారలమ్మల వీరత్వాన్ని, త్యాగాన్ని స్మరించుకుంటూ రెండేళ్లకోసారి ఈ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

**ప్రభుత్వం భారీ ఏర్పాట్లు**

ఈ ఏడాది జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 251 కోట్లు ఖర్చు చేసింది. 21 శాఖలకు చెందిన 42,000 మందికి పైగా అధికారులు, సిబ్బందిని, 2000 మంది ఆదివాసీ వాలంటీర్లను భక్తుల సేవ కోసం నియమించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 13,000 మంది పోలీసులను మోహరించారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్లతో



జాతరను పర్యవేక్షిస్తున్నారు. 1,418 ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. జంపన్న వాగు వద్ద 200 మంది గజ ఈతగాళ్లను, 30 వైద్య శిబిరాల్లో 5,192 మంది వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పారిశుద్ధ్యం కోసం 5,000 మంది కార్మికులు, 5,700 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. భక్తుల రవాణా కోసం టీజీఎస్‌ఆర్టీసీ 4,000 ప్రత్యేక బస్సులను, దక్షిణ మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. పర్యాటక శాఖ హనుమకొండ నుంచి మేడారానికి హెలికాప్టర్ సేవలను కూడా అందిస్తోంది. రౌండ్ ట్రిప్‌తో కూడిన వీఐపీ దర్శనానికి రూ. 35,999, జాతర ఏరియల్ వ్యూ కోసం ఒక్కొక్కరికి రూ. 4,800 చొప్పున ఛార్జీలను నిర్ణయించారు.

**జాతర నేపథ్యం, సంప్రదాయాలు**

కాకతీయ పాలకుల పన్నుల విధానాన్ని ఎదిరించి పోరాడిన గిరిజన వీరవనితలు సమ్మక్క, ఆమె కుమార్తె సారక్క (సారలమ్మ)ల శౌర్యాన్ని స్మరించుకుంటూ ఈ జాతరను నిర్వహిస్తారు. కోయ తెగకు చెందిన ఈ తల్లీకూతుళ్లను గిరిజనులు దేవతలుగా కొలుస్తారు. పోరాటంలో అలసిపోయిన సమ్మక్క చిలుకలగుట్ట వైపు వెళ్లి అదృశ్యమయ్యిందని, ఆమె కోసం వెతికిన గిరిజనులకు ఓ వెదురు చెట్టు కింద కుంకుమ భరిణె మాత్రమే లభించిందని స్థానిక కథనం. అప్పటి నుంచి రెండేళ్లకోసారి గిరిజన పూజారులు వెదురు వనంలో ప్రత్యేక పూజలు చేసి, కుంకుమ భరిణె, ఎర్రటి వస్త్రం చుట్టిన వెదురు కర్రను సమ్మక్క ప్రతిరూపంగా భావించి గద్దెల వద్దకు తీసుకువస్తారు. అంతకు ముందు రోజు కన్నేపల్లి నుంచి సారలమ్మను తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్ఠించడంతో జాతర అధికారికంగా మొదలవుతుంది. భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లాన్ని (బంగారం) అమ్మవార్లకు సమర్పిస్తారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం ఇక్కడి ముఖ్యమైన సంప్రదాయం.

# చట్టాలు పేదలకు రక్షణ కవచంగా ఉండాలి డి ఎస్ పి చేతుల మీద క్యాలెండర్ ను ఆవిష్కరించిన తూకరం

**నారాయణఖేడ్ జనవరి 27 (ప్రజా జ్యోతి)**

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను డిఎస్పీ తమ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల తుకారం పాల్గొని మాట్లాడుతూ.....చట్టాలు పేదలకు రక్షణ కవచంగా ఉండాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలు ప్రజల్లో మరింతగా చైతన్యాన్ని కలిగించాలనే లక్ష్యంతో ఈ క్యాలెండర్‌ను రూపొందించామని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయడమే ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం లక్ష్యమని పేర్కొన్నారు. డిఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సమాజాని కి మార్గదర్శకమని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు



సమాజంలో అవగాహన పెంచుతాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో మనూర్ ఎస్ ఐ కోటేశ్వరరావు, బి ఎస్ పి అధ్యక్షులు మలికి దొడ్డి పండరి తిమ్మాపూర్ వార్డు నెంబర్ ఆనందం కెవిపిఎస్ గణపతి ప్రసాద్ , పాల్గొన్నారు.

# ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్

**నారాయణఖేడ్, జనవరి 27 (ప్రజా జ్యోతి)**

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ ఖైసర్‌ను నియమిస్తున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు తెలిపారు. బషీరాబాద్‌లో నిర్వహించిన ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవోదయ సిద్దు మాట్లాడు తూ, మానవ హక్కుల పరిరక్షణలో ఖైసర్ సేవలు ప్రశంసనీయమని, సామాజిక సేవా రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన ఖైసర్ మాట్లాడుతూ, తన పై ఉంచిన నమ్మకానికి సంస్థ చైర్మన్ నవోదయ సిద్దు, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా



అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

# భక్త ప్రపత్తులతో కొల్చారం భక్తుల ఆధ్యాత్మిక యాత్ర పూర్తి



**- పుణ్యక్షేత్రాల దర్శనంతో పునీతమైన భక్తులు**

**నర్సాపూర్/మెదక్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రానికి చెందిన భక్తుల ఆధ్యాత్మిక యాత్ర భక్తి పారవశ్యం మధ్య విజయవంతంగా ముగిసింది. గ్రామస్థుడు జూలకంటి నాగేందర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో గ్రామం నుండి 34 మంది భక్తులు ఒక బృందంగా కలిసి రెండు రోజుల పాటు సాగించిన ఈ పుణ్యక్షేత్రాల పర్యటన మంగళవారం ప్రశాంతంగా పూర్తయింది.

**ఆధ్యాత్మిక వైభవం**

మొదట ఆంధ్రప్రదేశ్‌లోని సుప్రసిద్ధ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం చేరుకున్న భక్తులు, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రకృతి రమణీయతకు నిలయమైన మహానంది క్షేత్రాన్ని, పెరిగే నందిగా ప్రసిద్ధి గాంచిన యాగంటి ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్ర చివరిలో అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించు కోవడంతో తమ యాత్ర సంపూర్ణమైందని భక్తులు తెలిపారు. ఈ తీర్థయాత్ర లో కొల్చారం గ్రామ స్థులు అశోక్ గౌడ్, సార సుదర్శన్, రాజిరెడ్డి



స్వామిల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్,ఆర్కేల నాగరాజు, లక్ష్మీనారాయణ గౌడ్, దుర్గప్రసాద్ గౌడ్, కమ్మరి కృష్ణ మూర్తి, ఆగమయ్య, రాములు, చింతల రామానుజం, భరత్ గౌడ్, వనమాల అనిల్, పార్తి గారి శేఖర్, వడ్డే రాజు,ఆశన్న గారి అంజయ్య, నేరెళ్ల సత్యనారాయణ, నేరెళ్ల మల్లయ్య, నాగరాజు స్వామి, సంజీవ్ రావు, ఆకుల సిద్దిరాములు, పాండ్ర శ్రీనివాస్, లంబాడి శ్రీను, గంధం కృష్ణ, ఎందుగుల యాదగిరి, శ్రీధర్ గౌడ్, మ్యాదరి సత్యనారాయణ, తెనుగు సహదేవ్, కోటయ్య, సంగయ్య, చాకలి శ్రీను పుణ్యక్షేత్రాలను దర్శించుకొని టూర్ ను ముగించుకొని భగవంతుని కరుణా కటాక్షలతో తిరిగి రాత్రికి కొల్చారం చేరుకున్నారు.

## మాజీ ఎంపిటిసీ అంజయ్య సాగర్ కుమారుడు సివిల్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ సాగర్ మహేంద్ర సోలారిస్ ఆఫీస్ ను ప్రారంభించిన గుబ్బపు మచ్చేందర్



**నారాయణఖేడ్ జనవరి 27 సంగారెడ్డి జిల్లా**

కల్హేర్ మండలం ఖానాపూర్ కె గ్రామానికి చెందిన కృష్ణాపూర్ మాజీ ఎంపిటీసీ అంజయ్య సాగర్ కుమారుడు సివిల్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ సాగర్ మహేంద్ర సోలారిస్ ఆఫీస్ ను మంగళవారం జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ బి ఆర్ ఎస్ నాయకులు నారాయణఖేడ్ పట్టణంలో నూతన షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా గుబ్బపు మచ్చేందర్ మాట్లాడుతూ..,..మహేంద్ర సోలారిస్ ఆఫీస్ దిన దిన నా అభివృద్ధి చెంది ఖేడ్ ప్రాంతానికే మంచి పేరు తెచ్చుకొనే విదంగ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మోహిత్ ఖాన్ ,రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,నారాయణఖేడ్ మండల మాజీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాల్లిమిట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, గంగాపూర్ మాజీ సర్పంచ్ నారాయణ సాగర్,సీతారాం తండ మాజీ సర్పంచ్ రాజు,అల్లపూర్ మాజీ సర్పంచ్ ఏక్నాథ్ రావు, కృష్ణాపూర్ మాజీ ఉప సర్పంచ్ మోతి, ఖానాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నర్స బాలరాజ్, ధన్నారం మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు రాజు, నారాయణఖేడ్ మున్సిపల్ 4వార్డు పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ లో నీటి ఎద్దది లేకుండ చూడాలి ఆర్ డబ్లు ఎస్ ఎఈ కి విన్నపం గ్రామ సర్పంచ్ సంగమేష్ పటేల్



**నారాయణఖేడ్ జనవరి 27 (ప్రజా జ్యోతి )**


సంగారెడ్డి జిల్లా ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల్ తోర్నల్ సర్పంచ్ సంగమేష్ పటేల్ నీటి పారుదల అధికారులతో మంగళవారం సమావేశం అయ్యారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, సింగూరు మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో గ్రామానికి తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామ ప్రజలకు నిరంతర నీటి సరఫరా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్ డబ్లు ఎస్ అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ అంబోజి,గ్రామ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి, ఏడుగురు జూదరుల పై కేసు నమోదు. 20,040 రూపాయలు స్వాధీనం. ఎస్ ఐ. ఏ. రవిగౌడ్

కల్హేర్. 27. జనవరి ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్‌లోని కృష్ణాపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్న వారికీ అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ రవి గౌడ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నాం. వారి వద్ద నుంచి 20040/- రూపాయలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశాం. ఏడుగురుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నాం. మండలంలో ఎక్కడైనా జూదం ఆడితే చర్యలు తప్పవని, జూదం ఆడుతున్నారని సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. రవి గౌడ్ ...యస్ఐ కల్హేర్

## జమదగ్ని ,పరశురాముని విగ్రహానికి వెండి మీసాలు కళ్ళు అందజేత



టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి 27:

గత సంవత్సరం క్రితం మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామంలో గుట్ట పైన వెలిసిన రేణుకా మాత ఆలయంలో ఉన్న జమదగ్ని పరశురామునీ విగ్రహాలకు వెండితో తయారుచేసిన మీసాలు కళ్ళు ఆలయ కమిటీకి కంకర సంగయ్య అందజేశారు. గౌడ సంఘం సభ్యులు కంకర సంగయ్యకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కలాలి సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు చిన్న నాగరాజ్ గౌడ్ ,గ్రామ పెద్దలు ఘటంగారి ఈశ్వరప్ప,గౌడ కుల పెద్దలు విట్టల్ గౌడ్, ధనుంజయ గౌడ్ ,భూపాల్ గౌడ్,పెద్ద రాజు గౌడ్, ప్రతాప్ గౌడ్,రాజేశ్వర్ గౌడ్, వినీత్ గౌడ్ ,కంకర మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా ఉడుతల జగన్మోహన్.

కొండాపూర్ ప్రజా జ్యోతి



మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ నూతన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ను జిల్లా అధ్యక్షులుగా పంబళ్ల దుర్గ ప్రసాద్ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, కొండాపూర్ మండల అధ్యక్షులు జె.మోహన్ రాజు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులుగా ఉడుతల జగన్మోహన్‌ను నియమించారు. ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల లక్ష్మణ్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ల నవీన్ కోశాధికారిగా నడిమింటి అరుణ్ కుమార్ ఆర్గనైజ్ సెక్రెటరీగా ఆర్కతల ప్రసాద్ సోషల్ మీడియా నడిమింటి రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు విద్య, వైద్యం ఉచితంగా అందించాలని యువతకు ఉపాధి కల్పించాలని నిరు పేదలకు ఇండ్లు భూమి స్వయం ఉపాధి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కార్పొరేషన్ల ద్వారా లోన్లు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్దలు నీరడి పౌలు, శివయ్య, రవి, నడిమింటి దావీదు, అశోక్, రాజు, మన్నేఎల్లయ్య, సంజీవయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలు దర్శనంతో పునీతులైన భక్తులు







- మల్లికార్జున స్వామి మహానందిశ్వరుల ఉమామహేశ్వరుల
- జోగులాంబల దర్శనం అమోఘం
- శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులే యువతకు మార్గం

కొల్చారం ప్రజాజ్యోతి :

శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా లోని ప్రసిద్ధ శైవ క్షేత్రము. హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ నల్లమల అడవులలో కొండగుట్టల మధ్య గల శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రము. మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దట్టమైన అరణ్యాల మధ్య భక్తజనులను బ్రో చేందుకు వెలసిన పరమేశ్వరుని దివ్యధామం అయిన శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. స్వామి దర్శనార్థమై ప్రతి ఏటా 26 జనవరి న వెళుతున్న క్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన కొల్చారం నుండి యువత, భజన మండలి భక్తులు, ప్రజా ప్రతినిధులు జూలకంటి నాగేందర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు. నల్లమల లోతట్టు ప్రాంతమైన భౌరాపూర్ చెరువు వద్ద వెలసిన భ్రమరాంబ అమ్మ వారికి రెడ్డిరాజులు, విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో గుడి నిర్మించినట్టు చరిత్ర చెప్తున్నది. ఆదివాసీల సోదరి భ్రమరాంబికను శివుడు వివాహం చేసుకున్నందున చెంచు గిరిజనులు శివుడిని బావగా పిలుచుకొంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. మహాశివరాత్రి రోజున పూర్వం నుంచి చెంచులే ప్రత్యేకంగా శివపార్వతులకు కళ్యాణంచేసే పద్ధతి నేటికీ కొనసాగుతున్నది. ఆ కాలంలోనే ఈ ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చేవారు. శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున ఆలయం ప్రాచుర్యంలోకి రావడంతో భక్తులు శివరాత్రి సందర్భంగా అక్కడికి వెళ్తున్నారు. ఈ ఆలయంలో పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు దర్శించుకుని పూజలు చేసారని చరిత్ర చెబుతుంది. శ్రీశైల దేవస్థానాన్ని రక్షించడానికి కొందరు రాజులు ఆలయం చుట్టూ కోటలాంటి పటిష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠములలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది. ఇంతటి మహత్తర శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు మహిళలు వెళ్లడంతో భక్తులు ప్రజలు హర్షిస్తున్నారు. ఇప్పటికే పురాతన ఆలయాలే కాకుండా నూతనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం పూర్తి కాగా పెద్దమ్మ, తిరుమలేషు ని ఆలయాలు నూతనంగా నిర్మాణం అవుతున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కొ ల్చారం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లుతుంది. కొల్చారం నుండి అశోక్ గౌడ్, సార సుదర్శన్, రాజిరెడ్డి స్వాముల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్,ఆర్నేల నాగరాజు, లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, కమ్మరి కృష్ణ మూర్తి, ఆగమయ్య, చలం రాములు, చింతల రామానుజం, భరత్ గౌడ్,వనమాల అనిల్, పార్తి గారి శేఖర్, వడ్డే రాజు,ఆశన్న గారి అంజయ్య, నేరెల్ల సత్యనారాయణ, నేరెల్ల మల్లయ్య, నాగరాజు స్వామి, సంజీవ్ రావు, ఆకుల సిద్దిరాములు,పాంద్ర శ్రీనివాస్, లంబాడి శ్రీను, గంధం కృష్ణ,ఎండుగుల యాదగిరి,శ్రీధర్ గౌడ్, మ్యాదరి సత్యనారాయణ, తెనుగు సహాదేవ్,కోటయ్య, సంగయ్య, చాకలి శ్రీను, శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, మహానంది, యాగంటి, జోగులాంబ వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకొని టూర్ ను ముగించుకొని భగవంతుని కరుణా కటాక్షలతో తిరిగి రాత్రికి కొల్చారం చేరుకున్నారు.

# ప్రజా బాటలో విద్యుత్ అధికారులు

- కొడిపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు
- డి.ఈ. రామేశ్వర స్వామి





కౌడిపల్లి, జనవరి 27 (ప్రజా జ్యోతి):

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ డి.ఈ. రామేశ్వర స్వామి, ఏ.ఈ.యాదగిరి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్‌లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భం గా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను చంద్రం కృష్ణ గౌడ్ డి.ఈ. రామేశ్వర స్వామి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం డి.ఈ. రామేశ్వర స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి మంగళవారం, గురువారం, శనివారం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికారులు నేరుగా గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొంతమంది రైతులు నేరుగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రిపేర్లు చేయడం ప్రమాదకరమని, అలా చేయకుండా వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందిస్తే అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని సూచించారు. కౌడిపల్లి గ్రామానికి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డి.ఈ. రామేశ్వర స్వామిని చంద్రం కృష్ణ గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామానికి అవసర మైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కు వినతి పత్రం అందజేయగా, డి.ఈ. సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, చంద్రం దుర్గా గౌడ్, వార్డు సభ్యులు దేవేందర్, లక్ష్మి, శరత్ కుమార్, ప్రశాంత్, సందీప్ కుమార్, మురళి, మక్బూల్, లైన్మెన్ శివ, శివరాజ్,కిషన్,నాయకులు కొడ శ్రీనివాస్ గుప్తా, రాగుల భూమయ్య పటేల్, పాషా, అశోక్, రమేష్ బద్య నాయక్, ఫక్రుద్దీన్, కారోబర్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని వైద్యాధికారిణి

**అల్లాదుర్గం జనవరి 27 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సారిక విధులకు ఇష్టానుసారంగా హాజరవు తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తు న్నారు. నిత్యం ఉదయం తొమ్మిది గంటలకు విధులకు హాజరు కావలసి ఉండగా ఆసుపత్రిలో డాక్టర్ విధులకు సరిగా హాజరు కాకుండా ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళు _న్నారో తెలియడం లేదని ఆసుపత్రికి వచ్చే పలు గ్రామాల ప్రజలు, రోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఉందన్నమాట కానీ డాక్టర్ రోగులకు సరిగా అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని ముప్పారం, చిల్వర్ సబ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న ( ఎం ఎల్ హెచ్ పి ఓ) లు సంధ్య, నిర్మల వైద్యాధికారులు ఆయా గ్రామాలలో విధులు నిర్వహించవలసి ఉండగా, అల్లాదుర్గం ప్రభుత్వ వైద్యాధికారి సారిక ఈ కింది స్థాయికి వైద్య సిబ్బందిని మండల ఆరోగ్య కేంద్రం నికి రప్పించి విధులు నిర్వహించాల ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వీరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించేలా చేస్తూ తాను మాత్రం విధులకు గైరాజరవు తూ రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, ఆసుపత్రికి వచ్చే రోగులు విమర్శిస్తు న్నారు. ఆస్పత్రిలో సీసీ కెమెరాలు పనిచేయ కపోవడంతో విధులకు సరిగా రాకున్నా ఎవరేమి చేస్తారనే ధోరణితో వ్యవహరిస్తు న్నట్లు పలువురు చర్చించుకుం టున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంకల్పంతో పని చేస్తున్న, తన సొంత ఇలాకలో డాక్టర్ ఇలా



ఇష్టంసారంగా వ్యవహరిస్తూ సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా సంబంధి ంచిత ఉన్నత అధికారులు స్పందించి డాక్టర్ సక్రమంగా విధులకు హాజరయ్యాలా చూడాలని, రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయురాలుకి ఘన సన్మానం

- ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి.
- ఆనందంతో విద్యార్థులతో చిందులేసిన ఉపాధ్యాయురాలు దంపతులు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని కొండాపూర్ మండల విద్యాధికారి దశరథ్ అన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని మన్సన్ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమం సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విజయలక్ష్మి, శ్రీనివాస చార్యులు దంపతులను ఏం ఈ ఓ లు దశరథ్, బీమ్ సింగ్, అధ్యాపకులు, విద్యార్థు



లు ఘనంగా పూలమాలలతో, శాలువాల తో, బొకేలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పాఠశాలలో విజయలక్ష్మి టీచర్ అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామ చందర్ రెడ్డి, తెలుగు పండితులు రాఘ వేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని చెప్పారు.



విద్యార్థుల భవిష్యత్ దిశానిర్దేశం చేయడంలో కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యాద గిరి, గుంతపల్లి ప్రధానోపాధ్యాయులు వట పత్రశాయులు, మన్సన్ పల్లి పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు లావణ్య, వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శుల నవీన్, గ్రామపంచాయతీ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉన్నారు.

# పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 27:**

ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా , పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిందని

నోటిఫికేషన్ విడుదల:

28-01-2026 నామినేషన్ల స్వీకరణ: 28.-01-2026 నామినేషన్ల దాఖలుకు చివరి తేది:30-01-2026 నామినేషన్ల పరిశీలన:31-01-2026 నామినేషన్ల పై అభ్యంతరాలు: 01-02-2026 అభ్యంతరాలపై పరిష్కారం:02-02-2026 నామినేషన్ల



ఉపసంహరణ గడువు: 03.02-2026 బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల: 03-02-2026 పోలింగ్: 11-02-2026 రీపోలింగ్ -12-02-2026 కౌంటింగ్: 13-02-2026 (ఉదయం 8 గంటల నుండి ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కద్వల్లో ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం



**సిర్గాపూర్ జనవరి 27(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్వల్ గ్రామ శివారులో కొత్తగా ఫార్మేషన్ రోడ్డు పనులను ఎపివో నర్సింలు, సర్పంచ్ మల్లగారి విమల విట్టల్ రెడ్డి, ఉపసర్పంచ్ గూడూరి రమేష్ మంగళవారం నాడు ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద స్థానిక కద్వల్ శివారులోని నాగమ్మ చేను నుంచి సత్తయ్య చేను వరకు కొత్త ఫార్మేషన్ రోడ్డు అభివృద్ధి పనులు చేపడు తున్నట్లు ఏపివో తెలిపారు. అయితే ఈ ఫార్మేషన్ పనులు పూర్తిగా ఉపాధి కూలీలు చేస్తారన్నారు. 70-80 మంది ఉపాధి కూలీలు హాజరయ్యారని ఎఫ్ఏ కె.వెంకట్ రాములు తెలిపారు.

## ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్.

- నియామొక్కన్ని హర్షించిన కల్హేర్ మండల జర్నలిస్టుల సంఘం



**కల్హేర్ 27 జనవరి ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్ట్ ఏం ఏ. ఖైసర్. శుభాకాంక్షలు తెలుపుచున్నారు. మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యవంతం సద్భావన అన్ని అసౌకర్యా లలో సౌకర్యవంతమైన సేవలను అందించాలని. నియోజక వర్గంలోని మండలము గ్రామము వంటి తేడ లేకుండా అందరికీ సహాయ సహకారాలు వంటి సేవలు అందించాలని అభిలాషిస్తు న్నారు. నేషనల్ హ్యూమర్ రైటు నియామక పత్రాన్ని అంద జేసిన సంస్థ చైర్మన్ నవోదయ సిద్ధు, కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.ఓంప్రకాష్. సహచర బృందం సభ్యులు ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

## రామాయంపేట మున్సిపాలిటీ బిజెపి కోకన్వీనర్ల నియమంకం

**ప్రజాజ్యోతి రామాయంపేట**


**జనవరి 27**



రామాయం పేట బిజెపి మున్సి పాలిటీ ఎన్నికల నిర్వహణ కొర కు రాష్ట్ర బిజెపి పార్టీ కో కన్వీనర్లను నియమించింది జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసులు రామన్ పేట్ మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్ ను సీనియర్ బిజెపి నాయకుడు వెలుముల సిద్ధ రాములు ను నియమించడం జరిగిందని నవీన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చెంది గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం,,,

- సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 27:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చండి గ్రామంలో గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్త తొలగింపు,డ్రైనేజీ శుభ్రత, రహదారుల పక్కన ఉన్న ముురుగు తొలగింపు వంటి పనులను పరిశీలిస్తూ,సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ అన్నారు.గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్యం అత్యంత కీలకమని, పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యవంతమైన గ్రామమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా పారిశుద్ధ పనులను పరిశీలించి,కార్మికులకు తగిన సూచనలు ఇచ్చారు.గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంజీవ్ చారి,పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బడి పిల్లలకు తప్పిన పెను ప్రమాదం




**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 27:**

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు మంగళవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది.ఉదయం ఇంటి నుంచి స్కూల్‌కు బయలుదేరిన సమయంలో మార్గమధ్యలో స్కూల్ బస్సు అకస్మాత్తుగా ఆగిపోయింది. బస్సు ముందుకు సాగకపోవడంతో డ్రైవర్ విద్యార్థుల సహకారంతో బస్సును తోసే ప్రయత్నం చేశాడు.ఈ క్రమంలో డ్రైవర్ అదుపుతప్పడంతో బస్సు వెనక్కి జారుతూ విద్యార్థులపైకి దూసుకెళ్లే పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో అక్కడే ఉన్న రైతులు, వాహనదారులు అప్రమత్తమై వెంటనే బస్సు ముందు రాళ్లు, కర్రలు అడ్డుగా పెట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వారి చాకచక్యంతో విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన పై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం సరైన నిఘా, పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని ప్రైవేట్ స్కూల్ బస్సులు, యాజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలి
- నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 27 :**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం తూప్రాన్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో, తహసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలన్నారు. నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలనీ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ పూర్తి అయిందని, తూప్రాన్ లో 16 వార్డు లకు గాను ,32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 150 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు.ఈ మున్సిపల్ ఎన్నికల యొక్క నియమ నిబంధనల పై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కీలకమైన అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కలిసి 150 పోలింగ్ కేంద్రాలు, 75వార్డులు ఉన్నాయన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి , ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చిన తొలి పదేళ్లలో ప్రజల సమస్యలు తీరలేదు: కోమటిరెడ్డి

- తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాలను ప్రారంభించిన కోమటిరెడ్డి
- సరైన విద్య అందితేనే పేదల సమస్యలు తీరుతాయన్న మంత్రి
- విద్యార్థులకు స్కిల్స్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్య



**ప్రజాజ్యోతి జనవరి 27**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి 10 ఏళ్లలో ప్రజల సమస్యలు తీరలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండలోని బొట్టుగూడలో 'కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్' ఆధ్వర్యంలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడుగు చంద్ర శేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాల ప్రారంభోత్సవ వేదికపై కోమటి రెడ్డి మాట్లాడుతూ "సరైన విద్య అందితేనే పేదల సమస్యలు తొలగుతాయి. ప్రభుత్వం ఏటా వేల కోట్లు విద్యపై ఖర్చు చేస్తోంది. కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదు" అని అన్నారు. బొట్టుగూడ స్కూల్‌ను ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని, దేశంలో ఎక్కడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాల లేదని, మరెక్కడా కనిపించదని ఆయన గర్వంగా చెప్పారు. స్కూల్‌లో కంప్యూటర్లు, డిజిటల్ బోర్డులు, క్రీడా సదుపాయాలు కల్పించామని వివరించారు. అయితే, విద్యార్థులకు మార్కులు బాగా వస్తున్నా ఉద్యోగాల సమయంలో అవసరమైన నైపుణ్యాలు (స్కిల్స్) లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "మన విద్యార్థులు మార్కుల్లో ముందుంటారు. కానీ స్కిల్స్ లేకపోతే ఉద్యోగాలు రావు. ఈ విషయం పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో సంభాషించారు, టీచర్లతో చర్చించారు. బొట్టుగూడ స్కూల్‌ను రాష్ట్రంలోనే అత్యుత్తమ మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దాలని అన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్

**ప్రజాజ్యోతి జనవరి 27**

సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఈరోజు గవర్నర్‌ను కలిసి సింగరేణిలో బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చామని, ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందని అన్నారు. కుంభ కోణాన్ని బహిర్గతం చేశాక అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేం దుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్లు సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సింగరేణి టెండర్లలో పారదర్శకత లేదని అన్నారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

